నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శుక్రవారం
17 జనవరి
2025
పేజీలు 8

గుంటూరు
పల్నాడు

## పేదరికం నిర్మూలన చంద్రబాబుతోనే సాధ్యం

**ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ వెల్లడి**
**ఆర్థిక వ్యవస్థ బలోపేతం సీఎంతోనే సాధ్యం**



**వినుకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో పేదరికం నిర్మూలన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన పీ4 విధానంతోనే సాధ్యమవుతుందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. గురువారం అన్నారు పేదరికం లేని రాష్ట్రాన్ని సాధించి చూపిస్తామని ఎన్నికలకు ముందే హామీ ఇచ్చామని, ఇప్పుడు ఆ దిశగానే కూటమి ప్రభుత్వం చర్యలు ఉండబోతున్నాయనీ ఆయన తెలిపారు. అందుకోసమే ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజలూ భాగస్వామ్యులు కావాలని సీఎం పిలుపునిచ్చారని, అందుకు స్పందించి, సహకరించాల్సిన బాధ్యత కూడా అందరిపై ఉందన్నారు. రాష్ట్రాన్ని 2024 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిలిపేలా ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం వెల్లడించిన ప్రజంటేషన్‌పై ఈ మేరకు స్పందించారు చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు. ఒక్కసారి అమరావతి పూర్తయితే ఆంధ్రప్రదేశ్‌కు అది హైదరాబాద్‌ను మించిన గ్రోత్ ఇంజిన్ అవుతుందని, దేశంలోని అతిపెద్ద మెట్రో పాలిటన్ రీజియన్‌లలో అది ఒకటిగా నిలుస్తుందన్నారు. అలాంటి ప్రజా రాజధానిని అయిదేళ్లు పాడుబెట్టిన జగన్ కారణంగా నిర్మాణ వ్యయం పెరగడం తప్ప రాష్ట్రానికి ఒరిగింది శూన్యమని ఆవేదన వ్యక్తం చేశారు. ఊరికి ఎంతోకొంత తిరిగి ఇచ్చినవారే నిజమైన శ్రీమంతులు అవుతారని , అదేస్ఫూర్తితో ముఖ్యమంత్రి ఎవరికి తోచిన స్థాయిలో వారు గ్రామాల అభివృద్ధిలో భాగస్వా మ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. స్వర్ణాంధ్రప్రదేశ్ స్వప్నం సాకారంలో భాగంగా ప్రతికుటుంబం ఆర్థికంగా బలపడాలంటే ఉపాధి అవకాశాలు పెరగాలని, ఆ దిశగానే కూటమి ప్రభుత్వం 20లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రణాళికలు రచించించదని, ప్రైవేటురంగం నుంచి కూడా అందుకు సహకా రం లభించాల్సి ఉందన్నారు. ఇతర ప్రాంతాల్లో, విదేశాల్లో స్థిరపడిన స్థానికులు ఆ దిశగా ముం దుకు రావాలని కోరారు.



## ఆ రెండు పథకాలు కూటమికి సవాల్?
## తల్లికి వందంన పథకంపై తల్లుల్లో అసంతృప్తి

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు కావస్తున్నా ఇంకా సూపర్ సిక్స్ పథకాల్లో కొన్నింటిని అమలు చేయడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. దీనికి ప్రధాన కారణం నిధుల లేమి అని చెబుతున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగానే పెన్షన్లు రూ. 3 వేల నుండి.రూ. 4 వేలకు పెంచడంతోపాటు, అదనంగా రూ. 3 వేలు ఇచ్చి హామీని నెరవేర్చుకుంది. ఉచిత గ్యాస్ పథకం. అమలు చేసింది. అయితే రైతు భరోసా, కొత్త పించన్లు, ఉచిత బస్సు, వంటి పథకాలపై ఇంకా అధ్యయనం చేస్తూనే ఉంది, అయితే ఈ పథకాలను అమలు చేయటం సాధ్యం కాదని మాజీ ముఖ్యమంత్రి జగన్ పదేపదే చెబుతున్నారు. అమ్మ ఒడి పథకాన్ని తల్లివందనంగా మార్చారు. కానీ ఇంతవరకు తల్లుల ఖాతాల్లో నిధులు జమ కాలేదు. వచ్చే ఏడాది నుంచి ఈ పథకాన్ని అమలు చేస్తామని ప్రభుత్వం చెబుతుంటే కొంతమంది తల్లులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎంతమంది పిల్లలు ఉంటే వాళ్లందరికీ ఈ పథకం వర్తింప చేస్తామని ఎన్నికల హామీ ఇచ్చారు.. దీన్నిబట్టి సూపర్ సిక్స్ లో మిగతా పథకాలను ఎలా అమలు చేస్తారో చూడాలి..

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

- రైతు భరోసా కోసం అన్నదాత ఎదురుచూపు
- లోటు బడ్జెట్ తో కూటమి సతమతం
- మహిళకు రూ.1500 పథకం విధి విధానాలేవి?
- ఎన్నికల హామీల అమలు ఏదంటూ వైసీపీ ప్రచారం

ఏపీలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చి ఏడు నెలలు పూర్తి చేసుకున్నా సూపర్ సిక్స్ హామీల విషయంలో ఇంకా ఒక క్లారిటీ అయితే రావడం లేదు. ఏపీలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చి ఏడు నెలలు పూర్తి చేసుకున్నా సూపర్ సిక్స్ హామీల విషయంలో ఇంకా ఒక క్లారిటీ అయితే రావడం లేదు. అందులో సామాజిక పెన్షన్ల పెంపు, ఉచిత గ్యాస్ పథకాలు అయితే అమలు చేసింది. కానీ కీలకమైనవి ఇంకా మిగిలే ఉన్నాయి. వీటి మిగతా 3వ పేజీలో

## ఏపీ వాలంటీర్ల పైకీలక నిర్ణయం - క్యాబినెట్ లో తాజా వ్యూహం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఏపీలో గత వైసీపీ ప్రభుత్వం నియమించిన వాలంటీర్ల వ్యవస్థను కూటమి ప్రభుత్వం పూర్తిగా పక్కనబెట్టేసింది. కూటమి సర్కార్ అధికారంలోకి వస్తే వాలంటీర్లకు జీతాలు రెట్టింపు చేసి మరీ కొనసాగిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన అధికార పార్టీలు.. ప్రభుత్వం వచ్చాక మాత్రం వారిని వదిలేశాయి. దీంతో అప్పటి నుంచీ నిరసనలు చేస్తున్న వాలంటీర్లు తాజాగా మరో వ్యూహం ఎంచుకున్నారు. దీనిపై నిన్న విజయవాడలో ప్రకటన చేశారు. వాలంటీర్ల కొనసాగింపుకు అసలు ఈ వ్యవస్థను నియమిస్తున్నట్లు గత ప్రభుత్వం జీవో ఇవ్వకపోవడమే ప్రధాన కారణమని చెబుతున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎన్నికల్లో మరి కొనసాగిస్తామని ఎలా హామీ ఇచ్చారని వారు ప్రశ్నిస్తున్నారు. అలాగే జీతాలు పెంచుతామని ఎలా చెప్పారని అడుగుతున్నారు. సంక్రాంతి సందర్భంగా అందరి బకాయిలు తీర్చేశామని చెప్పుకుంటున్న ప్రభుత్వం తమ జీతాల బకాయిలు ఎప్పుడు తీరుస్తుందని ప్రశ్నిస్తున్నారు. ఇవే అంశాలతో ఓ వినతిపత్రం తీసుకుని రేపు అమరావతిలో జరిగే ఏపీ కేబినెట్ భేటీకి వెళ్తామని, అక్కడ సీఎం చంద్రబాబుకు ఎన్నికల హామీ నిలబెట్టుకోవాలంటూ ఓ వినతిపత్రం సమర్పిస్తామని వాలంటీర్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వాలంటీర్లు అంతా సీఎంను కలిసేందుకు ఈ నెల 17న అమరావతి వస్తున్నారని వారు తెలిపారు. ఇప్పటివరకూ తమకు పెండింగ్ ఉన్న జీతాల్ని చెల్లించలేదని, సంక్రాంతి సందర్భంగా గుడ్ న్యూస్ చెప్తారని ఇప్పటివరకూ ఎదురుచూశామని గుర్తుచేస్తున్నారు. ఇప్పటివరకూ మంత్రులతో చెప్పిస్తున్నారని, చంద్రబాబు, పవన్ చెప్పడం లేదని అందుకే వారినే అడగేందుకు వెళ్తున్నట్లు తెలిపారు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహిద్దాం

- అధికారులకు దిశా నిర్దేశం చేసిన కలెక్టర్
- ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం
- అధికారులు సమన్వయంతో పని చేయాలి

**గుంటూరు, జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జనవరి 26 వ తేదిన నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలను అధికారులు సమన్వయంతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ అధికారులకు సూచించారు. గురువారం కలక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ తో కలసి అధికారులతో ప్రాథమిక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని తెలిపారు. ఇందులో ముఖ్యంగా ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై శకటాలు రూపొందించి పెరేడ్‌లో ప్రదర్శించాలన్నారు. అలాగే స్టాళ్ళను ఏర్పాటు చేయాలన్నారు. వ్యవసాయం హార్టి కల్చర్, విద్య వైద్య శాఖ, హౌసింగ్, ఆర్ డబ్ల్యూ ఎస్. డీఆర్డీఏ, మెప్మా, పంచాయితీ రాజ్ , సివిల్ సప్లయిస్, జియంసీ, ట్రాన్స్ కో, ఐసీడీఎస్, అగ్నిమాపక శాఖల అధికారులు శకటాలను ఆకర్షణీయంగా రూపొందించి పెరేడ్‌లో ప్రదర్శించేందుకు సిద్ధపరచాలన్నారు. మైక్రో ఇరిగేషన్, పశుసంవర్ధక శాఖ, హ్యాండ్ లూమ్స్ , సోషల్ వెల్ఫేర్, అన్ని వెల్ఫేర్ మిగతా 3వ పేజీలో

## యువ క్రికెటర్ నితీష్ కుమార్ రెడ్డికి మంత్రి లోకేష్ అభినందనలు



**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** ఇటీవల ఆస్ట్రేలియాలో జరిగిన టెస్ట్ సిరీస్ లో అసమాన ప్రతిభను కనబరిచిన ఆల్ రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. తెలుగు వాడి సత్తా చాటిన నితీష్ ను మంత్రి లోకేష్ అభినందించారు. రాష్ట్రంలో యువ ఔత్సాహక క్రీడాకారులకు నితీష్ స్పూర్తిగా నిలిచారని కొనియాడారు. నితీష్ ను మంగళగిరి చేనేత శాలువా, జ్ఞాపికతో మంత్రి సత్కరించారు. ఈ సందర్భంగా నితీష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన స్పోర్ట్స్ పాలసీ చాలా బాగుందని అన్నారు. అయితే అందులో క్రికెట్ ను కూడా చేర్చి యువ క్రీడాకారులను ప్రోత్సహించాలని కోరారు. ఇందుకు మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. నితీష్ వెంట ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కేశినేని చిన్ని, కార్యదర్శి సానా సతీష్ తదితరులు ఉన్నారు.

## ఇస్రో -కొత్త సంవత్సరం అద్భుతం

**గుంటూరు, మేజర్ న్యూస్ :** స్పెడెక్స్ ఉపగ్రహాల అనుసంధాన ప్రక్రియ (డాకింగ్) విజయవంతం చేసిన ఇస్రో శాస్త్రవేత్తలకు చిల్డ్రన్ స్పేస్ క్లబ్ వ్యవస్థాపకులు జి.శాంతమూర్తి గురువారం అభినందనలు తెలిపారు. భారతదేశ అంతరిక్ష పరిశోధనలో అంతరిక్షంలో ఉపగ్రహాలను డాకింగ్ చేయడం ఒక గొప్ప మైలురాయి. డాకింగ్ చేయడంలో భారతదేశం నాలుగవ స్థానంలో నిలిచింది అన్నారు. రాబోయే రోజుల్లో ఇస్రో మరెన్నో గొప్ప విజయాలు సాధించి భారతదేశ ప్రతిష్టతను ప్రపంచానికి చాటి చెప్తుందన్నారు. ఈ సందర్భంగా ఇస్రో నూతన ఛైర్మన్ వి.నారాయణ్ గారికి అభినందనలు తెలిపారు.

## నేడు మాచవరం మండలంలో వికలాంగుల పెన్షన్‌లు పరిశీలన

**ఎండిఓ వెంగళరావు**

**మాచవరం మేజర్ న్యూస్ :** నేడు మాచవరం మండలంలో పూర్తిస్థాయి అంగవైకల్యం కలిగి ఉండి 15000 రూపాయల వికలాంగుల పెన్షన్ తీసుకుంటున్న పెన్షన్ దారులను శుక్రవారం నరసరావుపేట ప్రభుత్వ వైద్య బృందం పరిశీలించనున్నారు ఇప్పటివరకు మాచవరం మండలంలో చెన్నై పాలెం 1. వేమవరం 1 .తురకపాలెం1. గంగిరెడ్డిపాలెం 3. మాచవరం 1. పిన్నెల్లి 3 .మొర్జంపాడు 2. మల్లవోలు 1. పిల్లుట్ల 1. కొత్త గణేషన్ పాడు 2. మొత్తం 16 మంది లబ్ధిదారులు పూర్తి అంగవైకల్యం పెన్షన్ పొందుతున్నారు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ పెన్షన్లను విచారించనున్నారు పూర్తి వివరాలు సేకరించి ప్రభుత్వానికి అందజేస్తామన్నారు.

## వెల్దుర్తి మండలంలో పెన్షన్ వెరిఫికేషన్

**వెల్దుర్తి మండలం లో మొత్తం 24 పెరాలసిస్ పెన్షన్లు.**
**23 మందికి వెరిఫికేషన్లు పూర్తి.**
**ఒకరు మృతి చెందినట్లుగా గుర్తింపు.**



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం లోని పలు గ్రామాలలో గురువారం 10,000 నుండి 15 వేల రూపాయల పెన్షన్ తీసుకుని వారిని ప్రభుత్వ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్దుర్తి మండలం ముందు మొత్తం 24 మంది పెన్షన్ దారులు ఉండగా వారి సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చేశారు. ఇందులో భాగంగా 23 మంది పెన్షన్ దారుల సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయగా ఒకరు మృతి చెందినట్లుగా వెరిఫికేషన్ లో తేలింది. ఈ కార్యక్రమంలో వెరిఫికేషన్ సిబ్బందిగా అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ఎం గోపికృష్ణ, డా. ఏ బి ఎస్ శ్రీనివాసరావు, వెల్దుర్తి మండలం నుండి డా. బి శ్రీరామ్ ఉప్పలపాడు ప్రభుత్వాసుపత్రి మెడికల్ ఆఫీసర్. లు విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాదరావు, వెరిఫికేషన్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, డిఆర్డిఏ వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి యువసేన వార్షికోత్సవ మహాసభకు హాజరుకానున్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ

**చీఫ్ విప్ చేతులమీదుగా కరపత్రాలు ఆవిష్కరణ**




**వినుకొండ, మేజర్ న్యూస్ :** ఈ నెల 28 న వినుకొండ పట్టణంలో జరిగే రాష్ట్ర విద్యార్థి యువసేన 3 వార్షికోత్సవ సభకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ శాసనసభ్యులు జివి ఆంజనేయు.లు ముఖ్య అతిథిగా పాల్గొంటారని రాష్ట్ర విద్యార్థి యువసేన అధ్యక్షులు సంపెంగుల రవి కుమార్ గురువారం తెలియచేశారు విద్యార్థుల కోసం, విద్యార్థి సమస్యల కోసం పోరాడుతున్న మమల్ని ప్రోత్సహిస్తూ ఇంకా ముందు రోజులో విద్యార్థులకు మంచి చేసే విధంగా గా పోరాడాలని, విద్యార్థుల భవిష్యత్ కోసం అయినా ఎప్పుడు ముందు వుంటాను అంటూ మమల్ని ప్రోత్సహిస్తున్న చీఫ్ విప్ కి ధన్యవాదాలు తెలిపారు. , 28 జరిగే ఈ వార్షికోత్సవ సభను జయప్రదం చేయాలని, ఆయన తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ విద్యార్థి నాయకులు బుదల సాగర్ బాబు, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు నర్రా కిషోర్,వీరగంధం ప్రశాంత్, ఆర్ వి వై ఎస్ నాయకులు మెడ ఏసుబాబు, వెలిగండ్ల కోటేశ్వరరావు,మనేం ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు

# యువత అవకాశాలను అందిపుచ్చుకోవాలి

**ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**




**మాచర్ల మేజర్ న్యూస్ :** యువత అవకాశాలు కొరకు ఎదురుచూస్తూ కూర్చోకుండా అవకాశాలను వెతుక్కుంటూ వెళ్లి సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. గురువారం మాచర్ల పట్టణంలోని చెన్నకేశవ స్వామి దేవాలయం వద్ద రిలాక్స్ ఫ్యాన్సీ జనరల్ స్టోర్స్ మరియు మనీ ట్రాన్స్ఫర్ షాపును ప్రారంభించిన అనంతరం మాచర్ల పట్టణ పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన సర్వీస్ ప్రొవైడర్ మేళాను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లితండ్రులు ఎంతో కష్టపడి మనల్ని చదివించి ప్రయోజకుల్ని చేశారని వారిపై ఆధారపడి యువత జీవించవద్దని అన్నారు. వారి రుణం తీర్చుకునేందుకు అవకాశాలు ఉన్నచోటకు మనం వెళ్లాలని అవకాశాలు మన ఇంటి వద్దకు రావని విషయాన్ని యువత గ్రహించాలన్నారు. ఇప్పటికే తాను చిత్తూరు జిల్లాలో అమరాన్ సంస్థతో పాటు మరికొన్ని సంస్థలతో చర్చించానని మాచర్ల ప్రాంత నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పించేందుకు ఆయా సంస్థల ప్రతినిధులు ముందుకు వచ్చారు.

# ముటుకూరులో పెన్షన్ల వెరిఫికేషన్

**దుర్గి, మేజర్ న్యూస్ :** దుర్గి మండలం, ముటుకూరు గ్రామం నందు పెన్షన్ వెరిఫికేషన్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముటుకూరు గ్రామంలో వెరిఫికేషన్ కు సంబంధించిన అధికారులు పర్యటించారు. ఈ సందర్భంగా పెరాలసిస్ పేషెంట్లను, వారి సర్టిఫికెట్లను పరిశీలించారు. అదేవిధంగా ముటుకూరు గ్రామం నందు 6 పెరాలసిస్ పెన్షన్ లు ఉండగా.. పెన్షన్ దారుల సర్టిఫికెట్లు పరిశీలించి రికార్డులలో నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో డా. శ్రీనివాస్ ఆర్థోపెటిక్ సర్జన్, డా. గోపికృష్ణ జనరల్ మెడిసిన్, డా. భాను ప్రకాష్ దుర్గి గవర్నమెంట్ హాస్పిటల్, వెల్ఫేర్ అసిస్టెంట్ రాంబాబు, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, డిఆర్డిఏ వెలుగు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ తయారీ ద్వారా వ్యర్థాలకు సమర్ధవంతమైన పరిష్కారం

**నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్**



ఘన వ్యర్థాల నిర్వహణ పటిష్టంగా, ప్రణాళికాబద్ధంగా చేపట్టినప్పుడే రోజువారి ఉత్పత్తి అవుతున్న వ్యర్థాల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని రాష్ట్ర పురపాలన సంచాలకులు (డిఎంఏ) హరి నారాయణన్ అన్నారు. గురువారం నాయుడుపేటలోని జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ జి.సూరజ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎంఏ తొలుత జిందాల్ ప్రతినిదులతో ప్లాంట్ సామర్థ్యం, అవసరమైన వ్యర్థాలు, ఏ మున్సిపాల్టీల నుండి ఎంత చెత్త వస్తుంది, ఎంత విద్యుత్ ఉత్పత్తి అవుతుంది తదితర వివరాలు అడిగి తెలుసుకొని, అనంతరం ప్లాంట్ లోని ట్రిప్పింగ్ ఫ్లోర్, గ్రాప్ కంట్రోల్ రూమ్, బాయిలర్ 25 మీటర్, నెస్ట్ ట్రిప్పింగ్ ఫ్లోర్, బాయిలర్ 8 మీటర్, ఇన్సరేటర్, డిసిఎస్ కంట్రోల్ రూమ్, టిజి హాల్ లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ నగరపాలక సంస్థ, మున్సిపాలిటీల్లో వ్యర్థాల నిర్వహణ పెద్ద సమస్యగా ఉందని, ఉత్పత్తి అవుతున్న వ్యర్థాలను ఒక చోట డంప్ చేయడం ద్వారా స్థలాభావ సమస్య కూడా ఎదురవుతుందన్నారు. వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ద్వారా వ్యర్థాల నిర్వహణ, అలాగే వ్యర్థాల ద్వారా విద్యుత్ తయారీ ద్వారా వ్యర్థాలకు సమర్ధవంతమైన పరిష్కారం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో జిందాల్ ప్రాజెక్ట్స్ ఏపి ప్రెసిడెంట్ ఎంవి.చారి, ఎస్ఈ నాగ మల్లేశ్వరరావు, సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, ఈఈ సుందర్రామిరెడ్డి, డిఈఈ సతీష్ పాల్గొన్నారు.

## నేడు మాచవరం మండలంలో వికలాంగుల పెన్షన్‌లు పరిశీలన : ఎండిఓ వెంగళరావు



**మాచవరం మేజర్ న్యూస్ :** నేడు మాచవరం మండలంలో పూర్తిస్థాయి అంగవైకల్యం కలిగి ఉండి 15000 రూపాయల వికలాంగుల పెన్షన్ తీసుకుంటున్న పెన్షన్ దారులను శుక్రవారం నరసరావుపేట ప్రభుత్వ వైద్య బృందం పరిశీలించనున్నారు ఇప్పటివరకు మాచవరం మండలంలో చెన్నై పాలెం 1. వేమవరం 1. తురకపాలెం1. గంగిరెడ్డిపాలెం 3. మాచవరం 1. పిన్నెల్లి 3 .మొర్జంపాడు 2. మల్లవోలు 1. పిల్లుట్ల 1. కొత్త గణేషన్ పాడు 2. మొత్తం 16 మంది లబ్ధిదారులు పూర్తి అంగవైకల్యం పెన్షన్ పొందుతున్నారు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ పెన్షన్లను విచారించనున్నారు పూర్తి వివరాలు సేకరించి ప్రభుత్వానికి అందజేస్తామన్నారు

# బాధ్యతల స్వీకరణకు సిద్ధం

**పార్టీ ప్రముఖులతో మర్యాదగాపూర్వక భేటీలు - ఈనెల 20న నియోజకవర్గ ఆత్మీయ సమావేశాలు సన్నద్ధమవుతున్న సమన్వయకర్త భార్గవరెడ్డి**



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** వైయస్సార్సీపి మాజీ మంత్రులు, సీనియర్ నాయకులను కలిసి ఆశీస్సులను తీసుకుని నియోజకవర్గ బాధ్యతలు స్వీకరణకు సిద్ధమవుతున్నారు సమన్వయకర్త డా. గజ్జల సుధీర్ భార్గవరెడ్డి. ఈ నెల 9 న ఆయన సమన్వయకర్తగా నియమితులైన విషయం తెలిసిందే. ఇంచార్జి బాధ్యతలను సాధ్యమైనంత త్వరగా చేపట్టాలని యోచిస్తున్న సుధీర్ భార్గవ రెడ్డి జిల్లాలోని పార్టీ మాజీ శాసన సభ్యులను, ఇతర ప్రముఖులను సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గం వై ఎస్ అర్ సి పి పరిశీలకులు పడాల శివారెడ్డి తో పాటు కలిసి వారి సూచనలు తీసుకుంటున్నారు. ఇప్పటి వరకు ఆయన కలిసిన పార్టీ సీనియర్లు, ప్రముఖులలో మాజీ మంత్రి అంబటి రాంబాబు, మాజీ మంత్రి విడదల రజని, జిల్లా పార్టీ అధ్యక్షులు, మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి, నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే డా. గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, చిలకలూరిపేట లో పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన కావటి మనోహర నాయుడు, పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే నంబూరి శంకరరావు, మాజీ పార్లమెంట్ సభ్యులు వేణుగోపాలరెడ్డి లతో పాటు సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి, జిల్లా వైసీపీ నాయకురాలు డా. గీతా హసంతి, సీనియర్ పార్టీ నాయకులు పక్కాల సూరిబాబు తదితరులు ఉన్నారు. మాజీ మంత్రి, సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే అంబటి రాంబాబు గత 10 సంవత్సరాలు సత్తెనపల్లి నియోజకవర్గంలో ని పార్టీ కేడర్ ను సంరక్షించారు. కొత్తగా ఇంచార్జి గా నియమితులైన డా. గజ్జల సుధీర్ భార్గవరెడ్డి ని నియోజకవర్గ పార్టీ శ్రేణులకు పరిచయం చేస్తూ ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమం పూర్తికాగానే అప్పటి నుండి నియోజకవర్గ పార్టీ బాధ్యతలు చేపట్టబోతున్నారు. తనకు రాజకీయాలు కొత్త కనుక పార్టీ నియోజకవర్గ నేతలు, కార్యకర్తలు, పార్టీ అభిమానులను పరిచయం చేసుకొని వారి అభిప్రాయాలను గౌరవిస్తూ పార్టీ కార్యక్రమాలను క్రియాశీలకంగా పనిచేసి పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని సుధీర్ భార్గవరెడ్డి చెప్తున్నారు.

**ఈనెల 20న ఆత్మీయ సమావేశాలు.**

ఈ నెల 20 న సోమవారం ఉదయం నకరికల్లు, రాజుపాలెం మండలాల పార్టీ సమావేశం నకరికల్లు మండల కేంద్రంలోని వైయస్సార్సీపీ కార్యాలయంలో అదే రోజు సాయంత్రం 6 గంటలకు ముప్పాళ్ల మండలం, సత్తెనపల్లి మండలం, సత్తెనపల్లి టౌన్ కు సంబంధించిన పార్టీ మీటింగ్ సత్తెనపల్లిలో వైయస్సార్సీపి కార్యాలయంలో మాజీ మంత్రి అంబటి రాంబాబు నేతృత్వంలో జరుగుతుంది. ఈ సమావేశాలలో నియోజకవర్గ పార్టీ ఇన్ చార్జి డాక్టర్ సుధీర్ భార్గవ్ రెడ్డి ని అంబటి రాంబాబు నియోజకవర్గ పార్టీ శ్రేణులకు పరిచేయం చేస్తారని పార్టీ వర్గాలు తెలిపారు.

## ఘనంగా ప్రారంభమైన హజరత్ మస్తాన్ షాహి వలి దర్గా

# 133వ ఉరుసు ఉత్సవాలు

**గుంటూరు,మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలో నగరంపాలెం లోని హజ్రత్ కాలేషా మస్తాన్ షాహివలి దర్గా 133వ ఉరుసు ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభించారు. కుల,మతాలకు అతీతంగా మత సామరస్యంతో నిర్వహించే ఉత్సవాలు సర్వ మతాలకతీతంగా ఈనెల 17వ తేదీ నుండి 21వ తేదీ వరకు జరుపుతున్నట్లు ఆలయ ధర్మకర్త రావి రామ్మోహన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలు ఆంధ్ర,తెలంగాణ ప్రాంతాల నుంచి రోజుకు 30 నుండి 50 వేల మంది వరకు భక్తులు ఆవులియా బాబా సమాధిని సందర్శిస్తారని అన్నారు. సుమారు 30 నుంచి 40 వేల మంది భక్తుల వరకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ దర్గాని సందర్శించిన భక్తులకు,ఆర్థిక బాధలు,ఆరోగ్య సమస్యలు,సంతానం లేని వారికి సంతాన భాగ్యం కలుగుతుందన్నారు. అనంతరం ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్లను కమిటీ సభ్యులతో ఆవిష్కరించారు.



# స్వచ్ఛ ఆంధ్ర దివాస్ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహణ

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గురువారం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ స్వచ్ఛ ఆంధ్ర దివాస్ కార్యక్రమ నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి నెల మూడవ శనివారం జిల్లాల్లో స్వచ్ఛ ఆంధ్ర దివాస్ పేరుతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛత కార్యక్రమాలను జనవరి 18వ తేదీ నుంచి ప్రారంభించాలన్నారు. పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛత పై ప్రజలకు అవగాహన కల్పించేలా ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేస్తూ ఉత్తమ విధానాలు అమలుపై ప్రతి నెల స్వచ్ఛ ఆంధ్ర దివాస్ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర దివాస్ కార్యక్రమాలకు జిల్లా కలెక్టర్లు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ సైంటిఫిక్ మరియు సిస్టమాటిక్గా నిర్వహించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ,



నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, జిల్లా పరిషత్ సీఈఓ జ్యోతిబసు, జిల్లా పంచాయితీ అధికారి సాయికుమార్, ఆర్ అండ్ డబ్ల్యుఎస్ ఎస్ఈ కళ్యాణ చక్రవర్తి, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సీహెచ్ ఓబులేసు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహిద్దాం

(మొదటి పేజీ తరువాయి)

శాఖలు, డిజేబుల్ వెల్ఫేర్ , మత్స్య శాఖ, డ్వామా, నైపుణ్యాభివృద్ధి , ఉపాధి కల్పన శాఖధికారులు స్టాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. దేశ భక్తిని ప్రతిబింబించే విధంగా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు డిఈఓ తగు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమం ప్రారంభం నుండి ముగిసే వరకు ఎలాంటి విద్యుచ్ఛక్తి అంతరాయం లేకుండా విద్యుత్ శాఖధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పెరేడ్ గ్రౌండ్ నందు విద్యార్థులు, స్వాతంత్ర్య సమరయోధులు, జిల్లా ప్రముఖులు, అధికారులు, మీడియా వారు, ప్రజలు ఆశీనులు అయ్యేందుకు అవసరమైన గ్యాలరీల ఏర్పాట్లను రెవెన్యూ అధికారులు చేపట్టాలని సూచించారు. పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు పరిశుభ్రతతో పాటు పోలీస్ కవాతు ఏర్పాట్లపై పోలీస్ అధికారులతో సమన్వయం పరచుకుని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు తగు చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు జరిగే కార్యక్రమానికి ఓవరాల్ ఇన్చార్జి గా గుంటూరు ఆర్డీఓ మరియు పశ్చిమ తహశీల్దార్ పర్యవేక్షించాల్సి వుందన్నారు. పెరేడ్ గ్రౌండ్ లో గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో పాల్గొనే వారందరికీ త్రాగునీరు, స్నాక్స్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. స్పీచ్ నోట్ తయారు చేసేందుకు అధికారులు తమ శాఖల్లో అమలు జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సంక్షిప్తంగా వివరాలు సోమవారం సాయంత్రం లోపు సిపిఓకు అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. తమ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగులకు మెరిట్ సర్టిఫికేట్ను అందించేందుకు సంబంధించి వివరాలను కలక్టరేట్ కు సోమవారం సాయంత్రం లోపు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ షేక్. ఖాజావలి, డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీ కుమారి, ఆర్డిఓ శ్రీనివాస రావు, జెడ్పి సిఇఓ జ్యోతిబసు, పీడీ డీఆర్ డీఏ, విజయలక్ష్మీ, పీడీ డ్వామా శంకర్ , పీడీ హౌసింగ్ ప్రసాద్, సిపిఓ శేషశ్రీ , డిఈఓ రేణుక, డిఐఎస్ ఓ కోమలి పద్మ, జిల్లా పౌర సరఫరాల సంస్థ జనరల్ మేనేజర్ లక్ష్మీ, జీయంసీ అదనపు కమిషనర్ ఓబులేశు, ఎల్ డి యం మహిపాల్ రెడ్డి, డీడీ మైన్స్ అండ్ జియాలజీ డి. శ్రీ వెంకట సాయి, డీడీ హార్టీ కల్చర్ రవీంద్ర, డీటీసీ సీతారామి రెడ్డి, గుంటూరు తూర్పు, పశ్చిమ తహశీల్దార్లు నగేష్, వెంకటేశ్వర్లు, ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ విజయ్ ప్రకాష్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఆ రెండు పథకాలు కూటమికి సవాల్ ?

(మొదటి పేజీ తరువాయి)

మీదనే విపక్షాలు కూడా రచ్చ చేస్తున్నాయి. వైసీపీ అధినేత జగన్ అయితే సూపర్ సిక్స్ సెవెన్ అంటూ ఎన్నికల్లో చెప్పారు కానీ ఏ ఒక్కటీ అమలు కావడం లేదు అని విమర్శలు చేస్తున్నారు. ఇక కీలకమైన పథకాలలో తల్లికి వందనం అన్నది ఒకటి ఉంది. ఒక ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే వారందరికీ ఈ పథకం వర్తింప చేస్తామని ఎన్నికల వేళ హామీ ఇచ్చారు. ఆ పథకం అమలు చేయడానికి వేల కోట్లు అవసరం అవుతాయి. నేడు అలాగే మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణం ఒకటి ఉంది. ఈ రెండు హామీలతో పాటు రైతులకు అన్నదాత సుఖీభవ, 18 ఏళ్ళు నిండిన మహిళలకు నెలకు వారి ఖాతాలలో 15 వందల రూపాయలు వేయడం, నిరుద్యోగులకు మూడు వేల భృతి వంటివి ఉన్నాయి. అయితే విద్యా సంవత్సరం ముగుస్తున్న వేళ తల్లికి వందనం మీద ఒత్తిడి పెరుగుతోంది. అలాగే ఉచిత బస్సు పథకం మీద ఆశ పెట్టుకున్న వారు ఉన్నారు. దీంతో ఈ పథకాల గురించి ఈ నెల 17న ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగే సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటారు అని అంటున్నారు. నిజానికి చూస్తే ఈ రెండు పథకాల గురించి గడచిన మంత్రి వర్గ సమావేశాలలో చర్చిస్తారు అని ప్రచారం సాగింది. కానీ చివరికి వీటి గురించి చర్చించకుండానే ముగిసేవి. ఇపుడు కూడా మంత్రి వర్గ సమావేశం అనగానే వీటి గురించే మాట్లాడుకుంటున్నారు. మరి ఈసారి అయినా ఈ పథకాల గురించి చర్చించి ఎపుడు అమలు చేస్తున్నది నిర్ణయిస్తారా అన్నది అయితే అంతా ఆలోచిస్తున్నారు అయితే ఈ పథకాలు అమలు చేయడం అంత సులువు కాదని అంటున్నారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అంటే కొత్త బస్సులు కొనాలి, వాటికి కొత్తగా సిబ్బందిని తీసుకోవాలి. అంతే కాదు దీని వల్ల ఆటో డ్రైవర్లకు వారి ఉపాధికి ఇబ్బంది వస్తే ఎలా అన్నది చూసుకోవాలి. తల్లికి వందనం అన్నది బడ్జెట్ లో అతి పెద్ద మొత్తాన్నే తీసుకుంటుంది. అయితే ఈ పథకాలు అన్నీ కూడా మహిళలను ఉద్దేశించి డిజైన్ చేసినవి కావడంతో వారు నిరాశ పడుతున్నారు అన్న నివేదికలు వస్తున్నాయి. దాంతో వీటి విషయమో ఏదో ఒక డెసిషన్ అయితే తీసుకోవాల్సిన అవసరం ఏర్పడుతోంది. అంతే కాదు వీటి విధి విధానాలను కూడా మరోసారి ఖరారు చేయాల్సి ఉందని అంటున్నారు.

**సర్టిఫికెట్లు పోయినవి**

గుంటూరు ఆరండల్ పేట 16/3 వ లైన్లో మా ఆఫీస్ వద్ద బండి కవర్లో నా టెన్త్ క్లాస్ మార్కులిస్ట్ మరియు ఇతర డాక్యుమెంట్లు పెట్టి మా ఆఫీసులోకి వెళ్ళినాను ఆఫీసులో పని చూసుకొని వచ్చి బండి కవర్లో డాక్యుమెంట్స్ చూస్తే కనిపించలేదు నా డాక్యుమెంట్స్ ఎవరికైనా దొరికిన ఎడల దయచేసి ఈ సెల్ నెంబర్ కు సంప్రదించగలరు. దావులూరి రమేష్ s/o వెంకటేశ్వర్లు 9110734898

# ఉత్కంఠభరితంగా ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు

## ఐదవ రోజు విజయం సాధించిన తూర్పు, పశ్చిమగోదావరి జట్లు

మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్: మంత్రి నారా లోకేష్ జన్మదినోత్స వాన్ని పురస్కరించుకోని మంగళగిరి అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న ప్రీమియర్ లీగ్ పోటీలు ఐదవ రోజు గురువారం ఉత్కంఠ భరితంగా కొనసాగాయి. మంగళగిరి వర్సెస్ పశ్చిమగోదావరి జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో పశ్చిమగోదావరి జట్టు విజయం సాధించింది. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన పశ్చిమ గోదావరి జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 199 పరుగులు చేసింది. అనంతరం 200 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ చేపట్టిన మంగళగిరి జట్టు 102 పరుగులకే ఆల్ అవుటై పరాజయం పాలైంది. 47 బంతుల్లో 87 పరుగులు చేసిన రక్షణ్




మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ కైవసం చేసుకున్నారు. తూర్పుగోదావరి వర్సెస్ కృష్ణా జట్ల మధ్య మ్యాచ్ హెూరాహెూరీగా జరగగా మ్యాచ్ టై కావడంతో ఫలితాన్ని తేల్చేందుకు ఇరు జట్లతోనూ సూపర్ ఓవర్ వేయించారు. 3 పరుగుల తేడాతో కృష్ణాపై తూర్పుగోదావరి జట్టు విజయం సాధించింది. 33 బంతుల్లో 53 పరుగులు చేసిన జయంత్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ను సాధించారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన ఇద్దరికీ పట్టణ తెలుగు యువత అధ్యక్షులు భోగి వినోద్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కనికళ్ళ చిరంజీవి సహకారంతో ఒక్కొక్కరికీ రూ 10 వేలు చొప్పున నగదు బహుమతి అందజేశారు.



# ఫిబ్రవరి 3న జీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు

## నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు ఫిబ్రవరి 3, 2025న ఉదయం 10.30 నుండి మధ్యాన్నం 3 గంటల వరకు నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మంది రంలో జరుగుతాయని, 16 జనవరిన నోటిఫికేషన్ ప్రకటిస్తున్నా మని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు గురు వారం నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరం నందు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు సంబంధించి ఎలక్షన్ నోటిఫికేషన్ ఓటర్లలిస్టు 16 వ తేదీ (గురువారం) ప్రకటించామని, వోటర్ల లిస్టు, నోటిఫికేషన్ ను నగర పాలక సంస్థ నోటీసు బోర్డులో ఏర్పాటు చేయటమైనదన్నారు. ఈ నెల 22 నుండి 24 వ తేదీ వరకు ఉదయం 11 గంటల నుండి 3 గంటల వరకు జియంసి అదనపు కమీషనర్ ఛాంబర్ లో నామినేషన్‌లు దాఖలు చేయవచ్చునన్నారు. 24 వ తేదీ అందిన నామినేషన్ల ప్రకటన జరుగుతుందని, 27 వ తేదీ ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు నామినేషన్ల స్క్రూటినీ జరుగుతుందని, అదే రోజు వ్యాలిడ్ నామినేషన్ల ప్రకటన చేయబడుతుంద న్నారు. ఈ నెల 30వ తేదీ మధ్యాన్నం 12 గంటల నుండి 3 గంటల వరకు నామి నేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుం దని, అనంతరం తుది పోటీలోని అభ్యర్ధుల ప్రకటన చేయబడుతున్దన్నారు. ఫిబ్రవరి 3 వ తేదీ న ఉదయం 10.30 నుండి 3 గంటల వరకు కౌన్సిల్ సమావేశ మందిరంలో ఎన్నిక జరుగు తుందని, అదే రోజు 3 గంటల నుండి వోట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి జరుగుతుందని తెలిపారు. సదరు సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సి.హెచ్ శ్రీనివాసరావు, కౌన్సిల్ సెక్రటరీ పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



# మూడు చక్రాల బండి సాయం చెయ్యరూ...



**మంగళగిరి, మేజర్ న్యూస్:**

కూలి పనులు చేసుకుంటూ తన భార్యతో ఓ వృద్ధుడు జీవనం సాగిస్తూ ఉన్నాడు. అనారోగ్యానికి గురై హాస్పటల్ కు వెళ్లేటప్పుడు రోడ్డు ప్రమాదంలో కాలుకు గాయమై నడవలేని పరిస్థితి ఏర్పడింది. ఇటు ఉపాధి కోల్పోయి, అటు నడవలేక ఇబ్బంది పడుతున్న వృద్ధుడు, మూడు చక్రాల బండి కోసం దాతల సాయం కోరుతున్నాడు. మంగళగిరి 28వ వార్డు గాంధీనగర్ కు చెందిన బూసి బ్రహ్మయ్య అనే వృద్ధుడు కూలి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. గత రెండు సంవత్సరాల క్రితం అనారోగ్యానికి గురై ఎయిమ్స్ కు వెళ్లే క్రమంలో ఆటో కోసం వేచి ఉన్నప్పుడు బైకు ఢీకొనడంతో బ్రహ్మయ్య కాలుకు తీవ్రమైన గాయమైంది. కాలుకి వైద్యం చేయించగా నరాలు స్తంభించి కాలు పని చేయడం లేదు. దీంతో రెండేళ్ల నుంచి నడక లేక రోడ్డుపై దేకుతూ వెళ్లి తన పనులు చేసుకుంటూ ఉంటాడు. కొద్దిపాటి కూలి పనులు చేసుకునే తనకు తిరిగి పని చేసుకునే అవకాశం లేదని, కనీసం బయటికి వెళ్లేటప్పుడు అయినా ఇబ్బంది లేకుండా ఉండటానికి దాతలు దయతో తనకు మూడు చక్రాల బండిని ఇవ్వాలని బ్రహ్మయ్య అభ్యర్థిస్తున్నాడు.

# సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి






**దుగ్గిరాల, మేజర్ న్యూస్**

చలికాలంలో తరచుగా ఆరోగ్య సమస్యలు సంభవిస్తాయని తగు జాగ్రత్తలు పాటిస్తూ సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. చలికా లంలో సాధారణంగా దగ్గు, జలుబు గొంతు నొప్పి తో పాటు ఆస్తమా, వాంతులు జ్వరాలు సంభవిస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు తెలియజేస్తున్నారు. కాచి చల్లార్చిన. నీటితోపాటు ద్రవపదార్థాలు తీసుకోవాలని గోరువెచ్చ నీ నీటితో స్నానం చేయాలని కోరారు. కూరగాయలు, పండ్లు ఎక్కువగా తీసుకుంటూ, పాల ఉత్పత్తులు ,మాంసం తక్కువగా తీసుకోవాలని , చిన్నపిల్లలు వృద్ధులు, ఆస్మా రోగులు ఉదయం పూట రక్షణ గా చలిని తట్టుకునేందుకు స్వెటర్లు. మంకీ క్యాప్ లు మఫ్లర్లు వాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందంటున్నారు. ప్రజలు చలికాలంలో అప్రమత్తంగా ఉండాలని ఉదయం పూట వ్యాయామం. చేసేవారు. నడకకు వెళ్లేవాళ్లు. పొగ మంచు తగ్గిన తదుపరి వ్యాయామాలు. చేసుకోవాలని వైద్యులు సూచిస్తు న్నారు. ఏది ఏమైనా చలికాలంలో చిన్నారులు, వృద్ధులు ,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అనునిత్యం కాచి చల్లార్చిన నీరు సేవిస్తూ మాంసాహారాలను మానివేయాలని తెలియజేశారు. .

## మొర్జంపాడులో పొలం పిలుస్తుంది కార్యక్రమం

మాచవరం, మేజర్ న్యూస్:



మాచవరం మండలంలోని మొర్జం పాడు 1&2 రైతు సేవా కేంద్రం గ్రామాలలో వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరి గింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కె. రమమ్మా , మండల వ్యవసాయ అధికారిణి,మాచవరం మాట్లాడుతూ కంది మరియు మిరప పంటలను పరిశీలించి రైతులకు వివిధ యాజమాన్య పద్ధతులను వివరించారు. ఈ సందర్భంగా రైతులు అడిగిన వివిధ ప్రశ్నలకు నివృత్తి చేశారు.అదేవిధంగా మిరప పంటలో నీలిరంగు మరియు పసుపు రంగు జిగురు అట్టలను మిరప తోటల్లో అమర్చుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు క షేక్ జానీ బాషా, జి మణిదీప్తి మరియు రైతులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 23న లైవ్ మ్యూజిక్

### ప్రైడ్ ఆఫ్ మంగళగిరి పేరుతో సాయంత్రం 6 గంటల నుంచి ప్రారంభంకానున్న లైవ్ మ్యూజిక్

మంగళగిరిటౌన్, మేజర్ న్యూస్:

ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకోని మంగళగిరిలో పట్టణంలో ఈ నెల 23వ తేదీన లైవ్ మ్యూజిక్ కచేరీ కార్యక్రమం నిర్వహించనున్నారు. సాయంత్రం 6 గంటల నుంచి మంగళగిరి పట్టణంలోని గౌతమ్ బుద్ధ రోడ్డులోని ఎన్నారై జంక్షన్ వద్ద బెల్జియన్ వాఫిల్ స్టోర్ ఎదురుగా మియామీ కేఫ్ పక్కన ఉన్న గ్రౌండ్ లో లైవ్ మ్యూజిక్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సింగర్లు హాజరుకానున్నారు. ఈవెంట్ స్పాన్సర్లుగా సేల్, సక్కు, మార్కోరోస్, ఉషోదయ సంస్థలు వ్యవహరిస్తున్నారు. మ్యూజికల్ లైవ్‌ను గోపి టీవీ యూట్యూబ్ ఛానల్, వి డిజిటల్ ప్రత్యక్ష ప్రచారం అందించనున్నారు. లైవ్ మ్యూజిక్ కచేరి కార్యక్రమానికి ఉచిత ప్రవేశమని, కావున అందరూ పాల్గొనాలని నిర్వాకులు కోరారు.




# ఎసిసి కార్మికుల సమస్య పరిష్కరించాలి

### సీపీఎం తాడేపల్లి పట్టణ కార్యదర్శి బూరగ వెంకటేశ్వరరావు

తాడేపల్లి,మేజర్ న్యూస్:

న్యాయబద్ధంగా తమకు రావలసిన నష్టపరిహారం కోసం పోరాటం చేస్తున్న ఎసిసి కార్మికుల సమస్యను సామరస్యంగా పరిష్కరించకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని సీపీఎం తాడేపల్లి పట్టణ కార్యదర్శి బూరగ వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం తాడేపల్లి పట్టణ పరిధిలోని ఎసిసి కార్మికుల రిలే నిరాహార దీక్షా శిబిరం వద్దకు విచ్చేసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కార్మికుల సమస్య పరిష్కారం కోసం ఐక్య పోరాటాలే మార్గమని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎసిసి కార్మికులకు మంత్రి నారా లోకేష్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అన్నారు. కార్మికుల సమస్యను పరిష్కరించే దిశగా జోక్యం చేసుకొని, నష్టపరిహారాన్ని కార్మికులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేములు దుర్గారావు మాట్లాడుతూ కార్మికుల శ్రమ దోపిడీని అనుభవించిన యాజమాన్యం నష్టపరిహారాన్ని కార్మికులకు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వహిస్తూ కార్మిక కుటుంబాలను ఇబ్బందులు పాలు చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు చేసే న్యాయ పోరాటానికి అన్ని కార్మిక



సంఘాల, ప్రజా సంఘాల మద్దతు ఉందని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఎసిసి కార్మికుల సమస్యపై జోక్యం చేసుకొని, నష్టపరిహారం కార్మికులకు అందేలా చూడాలని ఆయన కోరారు. ఈ దీక్షలలో ఎస్ కే ఇమాంబి, దనమ్మ, బూదెమ్మ, ఎస్ శాంతమ్మ, యు రమణ, తదితరులు కూర్చున్నారు. ఈ దీక్షలకు సంఘీభావంగా ఎసిసి కార్మికుల పోరాట కన్వీనర్ కూరపాటి స్టీవెన్, బి. సూర్య ప్రకాష్, అంకయ్య, ఆశీర్వాదం, సాంబయ్య, శారద, సామ్రాజ్యం, మాణిక్యాలరావు, గురవయ్య, డి నాగేశ్వరరావు, జయలక్ష్మి, శారమ్మ, రమాదేవి, దుర్గ భవాని, కే ఆదినారాయణ, బి సుబ్బారావు, ఎస్కే భాషా, ఆరిఫ్, దానయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా...ఉల్లాసంగా సంక్రాంతి సంబరాలు



యడ్లపాడు, మేజర్ న్యూస్:



మండల కేంద్రమైన యడ్ల పాడులో సంక్రాంతి ఉత్సవాలు ఉల్లాసంగా, ఉత్సాహంగా ముగి శాయి. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రారంభమైన సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. ఆయా కార్యక్రమాలు ప్రముఖ సినీ నటుడు, రియల్టర్ ముత్తవరపు సురేష్ బాబు, అరుణ కుమారి ఆధ్వర్యంలో జరిగాయి .ఉత్సవాలలో భాగంగా మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. వందలాది మంది మహిళలు ఎంతో ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. రెండురోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో ముగ్గుల పోటీలు,మ్యూజికల్ చైర్స్, మోకు లావగుట, లెమన్ స్పూన్, స్కిప్పింగ్, బక్కెట్ బాల్ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించారు.ముగ్గుల పోటీలో ప్రథమ బహుమతి లక్ష్మి ప్రియాంక, సుకన్య, ద్వితీయ బహుమతి. పూజిత, తృతీయ బహుమతి పాపూరి రూపశ్రీ గెలుచుకున్నారు. కన్సోలేషన్ బహుమతులను వెంకట జగదీశ్వరి, రాధిక, నాగ భవ్య, నాగరాజులు పొందారు. కుండకొట్టుడు విభాగంలో పి.యశస్వి, ఎం.తాన్య, పి.మనస్వి,ఎం. మీనాక్షి, కిరణ్మయి, నాగలీల, మోక్ష శ్రీ,జీవన, చరణ్, ఎం.సాయి, అనిత, కావ్య శ్రీ, దేవి లు బహుమతులు పొందారు. మోకులాగు పోటీలలో రజని టీమ్, భారతి టీమ్, విశ్వప్రియ టీమ్ లు బహుమతులు పొందారు. స్కిప్పింగ్లో నందిత, కిరణ్ సాయి, యశస్వి,లత, కిరణ్మయి, పుష్ప లత, తులసి స్వప్న, పుష్పలతలు బహుమతి పొందారు, లెమన్ స్పూన్ లో జస్వంత్, వాత్సల్య, భవిష్య, శ్రీ వల్లీ, తాన్య, లీలావతి లు బహుమతి పొందారు. కోలాటాలు, క్లాసికల్ అభినయం, పాటలు, పద్యాలతో కళాకారులు అలరించారు. అనంతరం బహుమతి ప్రధానోత్సవ సభలో ముత్తవరపు సురేష్ బాబు, డాక్టర్ భార్గవి చౌదరి, ఆరెకపూడి పృధ్వీ, ముత్తవరపు రామారావు, అలోకం పెద్ద అబ్బయ్య, ఎం కృష్ణ మూర్తి, చిట్టినేని లక్ష్మీనారాయణ, జరుగుల శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ కమ్యూనిస్టు మానికొండ ముత్యాలరావు

### సీపీఐ మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య

తాడేపల్లి, మేజర్ న్యూస్:

పేదలు, అణగారిన వర్గాల పక్షాన పోరాడే పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అని సిపిఐ మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య అన్నారు. గురువారం తాడేపల్లి సిపిఐ పార్టీ కార్యాలయంలో (నీలం రాజశేఖర్ రెడ్డి భవన్లో) కామ్రేడ్ మానికొండ ముత్యాలరావు 44 వ వర్ధంతి సభసిపిఐ తాడేపల్లి ప్రాంత సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. ముందుగా సిపిఐ నేత మానికొండ ముత్యాలరావు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ దేశంలో సామాన్యులకు న్యాయం జరగడం లేదన్నారు. బూర్జువాలు, పెట్టుబడిదారులు కార్పొరేట్ శక్తుల నుంచి శ్రామిక కర్షక వర్గం చేతుల్లోకి రాజ్యాధికారం వచ్చినప్పుడే అందరికి న్యాయం జరుగుతుందన్నారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే పార్టీ ఎర్రజెండా అన్నారు. కామ్రేడ్ మానికొండ ముత్యాలరావు,పేదల సమస్యల కోసం ఇళ్ల పట్టాల సమస్యల కోసం పోరాడిన వ్యక్తి అని కొనియాడారు. సీపీఐ మంగళగిరి నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య మాట్లాడుతూ వంద సంవత్సరాల నుండి సీపీఐ పార్టీ పేదల పక్షాన నిలుస్తూ ఎన్నో భూపోరాటాలు, పేదల ఇండ్ల స్థలాల కోసం పోరాటం చేసి పేదల పక్షాన



నిలబడి పెత్తందారుల నియంత్రత్వాన్ని ప్రశ్నించిందన్నారు. వందేళ్ళ కింద స్థాపించిన భారత కమ్యూనిస్టు పార్టీ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని నినదించిన మొట్టమొదటి పార్టీ అని, వలసవాదులకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటం చేసిందని తెలిపారు.కామ్రేడ్ మానికొండ ముత్యాలరావు ఉద్యమ స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మంగళగిరి మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు,సీనియర్ నాయకులు గుంటక సాంబిరెడ్డి, మానికొండ డాంగే,గుద్దంటి శివ, మునగాల రామారావు, షేక్ కాసెం, షేక్ బాషా, అనిల్, శ్యామ్, భాస్కర్, సాయి, లక్ష్మణ,ప్రశాంత్, ప్రేమ్, ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

## నగరాభివృద్ధిలో సీనియర్ సిటిజన్స్ భాగస్వామ్యం కావాలి

▸▸ నగరంలో చేపడుతున్న వపలు ప్రాజెక్ట్ ల పై సలహాలు ఇవ్వాలి

▸▸ నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు నగర పాలక సంస్థ,మేజర్ న్యూస్ :** గుంటూరు నగరాభివృద్ధిలో సీనియర్ సిటిజన్స్ భాగస్వామ్యం ముఖ్యమని, అభివృద్ధి పనులపై తమ విలువైన అభిప్రాయాలు, సూచనలు అందిచ డానికి శుక్రవారం సాయంత్రం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరం రాజధాని ప్రాంతంలో ఉన్నదని, అదే రీతిలో నగరాభివృద్ధికి నగరపాలక సంస్థ పలు అభివృద్ధి పనులు చేపడుతుందని ఇందులో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పలు ప్రాజెక్ట్ ల నిర్మాణాలకు అనగా శంకర్ విలాస్ ఆర్ఓబి, గడ్డిపాడు ఆర్ఓబి పనులకు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. కావున నగరంలో జరుగుతున్న, విజన్ 2047లో గుంటూరు నగరాభివృద్ధికి చేపట్టవలసిన వివిధ ప్రాజెక్ట్ ల విషయాల పై సూచనలు సలహాలు అందించుటకు శుక్రవారం సాయంత్రం 4.00 గంటలకు నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరం నందు ఏర్పాటు చేసిన ప్రతేక సమావేశానికి సీనియర్ సిటిజెన్స్ హాజరవ్వాలని కోరారు.

## రైతాంగ సమస్యలపై విజయవాడలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలి

➢ ఏపీ రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి కాజా వెంకటేశ్వరరావు



**తాడేపల్లి, మేజర్ న్యూస్:** రైతాంగ సమస్యలపై ఈనెల 17వ తేదీ సోమవారం విజయవాడలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి కాజా వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం ఎంటీఎంసీ పరిధిలోని కుంచన పల్లి గ్రామంలో రైతాంగ సమస్యల పరిష్కారం కొరకు శు క్రవారం విజయవాడ ధర్నా చౌక్ లో జరుగు ధర్నాకు రైతులు పాల్గొనాలని కోరుతూ గురువారం కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకెళ్తామని, రైతులను కాపాడుతామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానంలో రైతులకు పెట్టుబడి సాయం కింద రూ.20వేలు చెల్లిస్తామని ప్రకటించిందని, ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు కావొస్తున్నా ఇంతవరకు ఏ ఒక్క రైతు ఖాతాలో రూ.20వేల రూపాయలు జమ చేయలేదన్నారు. ప్రస్తుతం వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉందని, రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన కోరారు. రైతులకు వ్యవసాయ పరికరా లు, ఇన్ ఫుట్ సబ్సిడీలు కొనసాగించాలని, ఉచిత పంటల బీమా కొనసాగించాలన్నారు. వ్యవసాయ మోటార్లకు విద్యుత్ స్మార్ట్ మీటర్లు పెట్టే ప్రక్రియను ఉపసంహరించుకోవాలని, రైతాంగం పైన ప్రజల పైన వేసే అదనపు చార్జీలు రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. పంట కాలువలలో పూడికతీత, తూటికాడ, గుర్రపు డెక్క తొలగించి శుభ్రం చేసి ఆధునికరించాలన్నారు. పాడి రైతులకు పొరుగు రాష్ట్రాలలో ఇస్తున్న విధంగా లీటరుకు ఐదు రూపాయలు బోనస్ అదనంగా కలిపి ఇవ్వాలన్నారు. తాడేపల్లి మండలంలో అధికంగా భూమిని సాగు చేస్తున్న కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డు లు ఇచ్చి బ్యాంకు రుణాలు, సబ్సిడీలు అందించాలన్నారు. గుంటూరు ఛానల్ పొడిగింపుకు నిధులు కేటాయించి వెంటనే పనులు ప్రారంభించాలని, పెద్దవడ్లపూడి హై లెవెల్ ఎత్తిపోతల పథకం వెంటనే పూర్తి చేయాలని తదితర రైతాంగ డిమాండ్లతో శుక్రవారం ఉదయం 10 గంటలకు విజయవాడ ధర్నా చౌక్ లో జరుగు ధర్నాను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తాడేపల్లి మండల నాయకులు అమ్మిశెట్టి రంగారావు, శివారెడ్డి, ఎనుముల సాంబయ్య, బాకీ శ్రీనివాసరావు, బద్రి వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పేదల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యం

▸▸ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించిన ఎమ్మెల్యే కన్నా



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:** నియోజకవర్గంలోని ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు మంజూరైన పలు చెక్కులను సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ అందించారు. రాజుపాలెం మండలం కుబాద్ పురం గ్రామానికి చెందిన చింకా శేషగిరికి 1,62,000రూపాయలు,ఇనిమెట్ల గ్రామానికి చెందిన చుండు కోమలిదేవికి 2,24,100రూపాయలు సత్తెనపల్లి మండలం రెంటపాళ్ళ గ్రామానికి చెందిన తోట రమాదేవికి 51,500రూపాయలు,కంటెపూడి గ్రామానికి చెందిన దేవినేని కృష్ణారావుకి 74,687రూపాయలు. పాకాలపాడు గ్రామానికి చెందిన కోతారు శ్రీనివాసరావుకి 2 లక్షలు, సత్తెనపల్లి పట్టణానికి చెందిన కొత్త సాంబశివ రెడ్డి గారికి 1.20 లక్షలు, నెన్నిబోయిన భాస్కర్ కి 1,09,660రూపాయలు, రాయుడు సుబ్బారావుకి 81 వేలు, చీమలమర్రి గ్రామానికి చెందిన కంకనంపాటి కోటేశ్వరరావుకి 37,983రూపాయలు, మాదల గ్రామానికి చెందిన సువరపుశివ ప్రసాద్ కి 74,687రూపాయలు, ఇరుకు పాలెం గ్రామానికి చెందిన పులవర్తి వెంకట నారాయణ గారికి81,000రూపాయలు. మొత్తం 12,16,617రూపాయల విలువైన చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ హెూదాల్లో వున్న నియోజకవర్గ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఈదర విజయ లక్ష్మి వర్ధంతిని పురస్కరించుకుని

# విద్యార్థులకు నగదు పురస్కారం



**తెనాలి, మేజర్ న్యూస్** ఈదర విజయలక్ష్మి స్మారక సేవా సమితి ఆధ్వర్యంలో ఈదర విజయ లక్ష్మి వర్ధంతిని పురస్కరించుకుని జాతీయ అవార్డు గ్రహీత వేజళ్ల ఉమామహేశ్వర్ స్వగృహములో గురువారం స్మారక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెనాలి మండలం లోని ప్రభుత్వ పాఠ శాలలో చదివి త్రిపుల్ ఐటీలో సీటు సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి 2,000 రూపాయలు నగదు పురస్కా రంను ఈదర పూర్ణచందు బహూకరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎయస్ యన్ కాలేజి ప్రిన్సిపాల్ కొలసాని రాంచంద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ప్రోత్సహిస్తూ గత 21 సంవత్సరాలుగా ప్రతిభావంతులకు ట్రస్టు ద్వారా అందజేస్తున్న ఈదర వెంకట్రావు కుటుంబ సభ్యులు అభినందనీయులు అన్నారు. కార్యక్రమానికి ట్రస్టు అధ్యక్షుడు గరికపాటి సుబ్బారావు మాట్లాడుతూ మొదట కొంతకాలం గుడివాడ గ్రామంలో నిర్వహించామన్నారు. గత 14 సంవత్స రాలుగా మండల స్థాయిలో ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహిస్తూ తెనాలి పట్టణంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ వైకుంఠపురం అధ్యక్షులు ఈదర శ్రీనివాసరావు, సి ఆర్ పి చల్లగాలి శ్రీదేవి పలువురు గుడివాడ గ్రామ ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు. నగదు పారితోషికంను షేక్ . నేహా పర్వీన్, పి. రాధాచంద్రిక, పి . రూపశ్ర, షేక్ నాగూర్ షరీఫ్ ( యన్ సి ఆర్ యన్ యమ్ ) హైస్కూలు విద్యార్థులు అందుకొన్నారు.

## భక్తులను ఆకట్టుకున్న కూచిపూడి నృత్యం

తెనాలి, మేజర్ న్యూస్ : తెనాలి వైకుంఠపురందేవస్థానం వారు ప్రతి ఏడాది ఘనంగా నిర్వహిస్తున్న శ్రీవారి తెప్పోత్సవంలో భాగంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో పట్టణానికి చెందిన ప్రముఖ కూచిపూడి యువ నర్తకి కుమారి ఆరాధ్యుల తేజస్వి ప్రఖ్య, శిష్య బృందం చేసిన కూచిపూడి నృత్యం భక్తులను ఆకట్టుకుంది. తెప్ప సాగినంత వరకు అసాంతం భక్తులను విశేషంగా అలరించింది ఆ శ్రీవారు దేవేరులతో విహారిస్తూ, ప్రఖ్య మరియు బృందం లయబద్ధంగా అన్నమయ్య త్యాగరాజు కీర్తనలకు చేసిన నృత్యాన్ని ఆసాంతం ఆస్వాదిస్తూ భక్తులను ఆశీర్వదిస్తున్నట్లుగా ఆహ్లాదంగా తెప్ప ప్రయాణంగా సాగింది. నృత్య సహకారం యనమదల రీతిక, ఆరిశెట్టి ఐశ్వర్య, మునిప ల్లి పావని, భవానిలు గాత్ర సహకారం వేదాంతం దుర్గా భవాని కృష్ణా జిల్లా కూచిపూడి నట్టువాంగం వేదాంతం వాగ్దేవి శ్రీనివాస ప్రసాద్, కృష్ణా జిల్లా కూచిపూడి, మృదంగం కానూరు వెంకట రామకృష్ణ, వయోలెన్ వెంకటప్పయ్యలు అందించారు దేవస్థానం ఈవో అనుపమ నర్తకీమణులను శాలువా ప్రసాదాలతో ఘనంగా సన్మానించారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖమంత్రి నాదండ్ల మనోహర్



నృత్య కళాకారులకు అభినందించారు.

# పసుపు సైన్యం @ కోటి



**1,00,52,598 సభ్యత్వాలతో చరిత్ర తిరగరాసిన తెలుగుదేశం పార్టీ**

**లక్ష సభ్యత్వాల మార్క్ దాటిన 11 నియోజకవర్గాలు**

**50 వేల సభ్యత్వాల మార్క్ దాటిన 105 నియోజకవర్గాలు**

**కార్యకర్తల సంక్షేమం కోసం విప్లవాత్మక అడుగులు వేస్తున్న సంక్షేమ నిధి సారధి నారా లోకేష్**

**ప్రమాద భీమాను రూ. 5 లక్షలకు పెంచుతూ యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ తో ఒప్పందం**

మంగళగిరి,మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం సరికొత్త రికార్డు సృష్టించింది. గత ఏడాది అక్టోబర్ 26 న టిడిపి అధినేత చంద్రబాబు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, అండమాన్ లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. సభ్యత్వాలు తీసుకున్న వారి సంఖ్య కోటి మార్క్ ను దాటి చరిత్రను తిరగరాసింది. 1,00,52,598 మంది టిడిపి సభ్యత్వం తీసుకున్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేసారు. 11 నియోజకవర్గాలు లక్ష సభ్యత్వాల మార్కును దాటాయి. 105 నియోజకవర్గాలు 50 వేల సభ్యత్వాల మార్కును దాటాయి. కోటి మంది సభ్యులతో తెలుగుదేశం పార్టీ అతి పెద్ద కుటుంబంగా అవతరించింది.టెక్నాలజీ అనుసంధానంతో సభ్యత్వ నమోదు కార్యక్రమం సులభమైంది. ప్రజలు స్వయంగా సభ్యత్వ నమోదు చేసుకునే సౌలభ్యం కల్పిస్తూ వారు ఎక్కువగా వినియోగించే ప్లాట్ ఫామ్స్ తో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తీసుకున్న నిర్ణయం సభ్యత్వ నమోదు కార్యక్రమం ఇంత పెద్ద సక్సెస్ కావడానికి ప్రధాన కారణం. టెక్నాలజీ వినియోగం ద్వారా పార్టీ కోసం క్షేత్ర స్థాయిలో ఎవరు కష్టపడి పనిచేస్తున్నారో పార్టీ అధిష్టానానికి స్పష్టంగా తెలుస్తుంది. తద్వారా పార్టీ పదవులు, నామినేటెడ్ పదవులు ఇచ్చేప్పుడు ప్రాధాన్యత లభిస్తుంది. పనిచేసే వారికే ప్రాధాన్యత అని లోకేష్ ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేశారు. పార్టీ సభ్యత్వ నమోదులో తాము చేసిన కష్టానికి గుర్తింపు లభిస్తుందని కార్యకర్తలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. నారా లోకేష్ ఎక్కువ సభ్యత్వాలు చేసిన కార్యకర్తలతో మాట్లాడి అభినందించడం, ప్రోత్సహించడం ఈ సక్సెస్ కు ప్రధాన కారణం.

### టాప్ టెన్

సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పోటీపడి మరీ రికార్డులు సృష్టించారు. 11 నియోజకవర్గాలు లక్ష సభ్యత్వాల మార్కు దాటాయి. టాప్ టెన్ లో నెల్లూరు సిటీ 1,49,270, ఆత్మకూరు 1,48,802, పాలకొల్లు 1,48,559, రాజంపేట 1,45,766, కుప్పం 1,38,446, ఉండి 1,21,527, గురజాల 1,11,458, వినుకొండ 1,06,867, మంగళగిరి 1,06,145, కళ్యాణదుర్గం 1,01,221, కొవ్వూరు 1,00,473 నియోజకవర్గాలు ఉన్నాయి.

### లైఫ్ టైమ్ మెంబర్షిప్

శాశ్వత సభ్యత్వాలకు కూడా పెద్ద ఎత్తున స్పందన లభించింది. మంగళగిరి – 145, ఆత్మకూరు – 137, వినుకొండ – 79, గంగాధర నెల్లూరు – 62, తణుకు – 60 నియోజకవర్గాలు టాప్ ఫైవ్ లో నిలిచాయి.

### కార్యకర్తల సంక్షేమం

కార్యకర్తలను తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులుగా భావిస్తుంది. వారి సంక్షేమానికి భారతదేశంలోనే ఏ రాజకీయ పార్టీకి లేని కార్యకర్తల సంక్షేమ విభాగాన్ని ఏర్పాటు చేసి..టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆధ్వర్యంలో దిగ్విజయంగా నడిపిస్తున్నారు. కార్యకర్తలు.. వారి కుటుంబసభ్యుల విద్య, వైద్యం, వివాహం, ఆర్థిక అవసరాలలో ఆదుకుంటూ కొండంత అండగా నిలుస్తున్నారు. ప్రమాదంలో కార్యకర్తలు చనిపోతే వారి కుటుంబానికి ప్రమాదభీమా అందించి ధీమా కల్పిస్తున్నారు. టిడిపి కార్యకర్తల బాగోగులు చూసుకునే బాధ్యత లోకేష్ కు అప్పగిస్తున్నామని 2014 మహానాడులో టిడిపి అధినేత చంద్రబాబు ప్రకటించారు. నాటి నుంచి నేటివరకూ కార్యకర్తల పెన్నిధిగా వ్యవహరిస్తున్న లోకేష్ సంక్షేమనిధితో ఆదుకుంటున్నారు. ఇప్పటివరకు 2500 మందికి పైగా కార్యకర్తల పిల్లల చదువులకు సహాయం చేశారు. వివిధ ప్రమాదాల్లో మరణించిన సుమారు 5164 మంది కార్యకర్తల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 2 లక్షల రూపాయలు చొప్పున రూ. 103 కోట్ల 28 లక్షల రూపాయలు అందించారు. అనారోగ్యంతో బాధపడుతున్న అనేక మంది కార్యకర్తలకు వైద్య సహాయం అందించారు. సుమారు 2000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారు. సుమారు 5000 మంది కార్యకర్తల కుటుంబాలకు కష్టకాలంలో అండగా నిలిచి రూ. 19 కోట్లు ఆర్థిక సహాయం చేశారు. రూ.100తో సభ్యత్వం తీసుకున్న తెలుగుదేశం కార్యకర్తల సంక్షేమం చూసేందుకు లోకేష్ ఆధ్వర్యంలో టిడిపి వెల్ఫేర్ వింగ్ అవిశ్రాంతంగా పని చేస్తోంది. ఎన్టీఆర్ మోడల్ స్కూళ్ల ద్వారా ఉచిత విద్య, ఉపకారవేతనాలు, ప్రైవేట్ స్కూళ్లలోనూ ఫీజుల్లో రాయితీలుగా రూ. 2 కోట్ల 35 లక్షల రూపాయలు చెల్లించారు. చదువు పూర్తయిన వారికి ఉపాధి..ఉద్యోగావకాశాలు సాధించేలా నైపుణ్యశిక్షణ ఇస్తున్నారు. ప్రస్తుతం అదే రూ.100తో తీసుకున్న సభ్యత్వం ద్వారా వచ్చే ప్రమాద బీమా ప్రయోజనాన్ని రూ. 5 లక్షలకు పెంచారు. నారా లోకేష్ సమక్షంలో కోటి మందికి ప్రమాద భీమా కల్పిస్తూ తెలుగుదేశం పార్టీ, యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ మధ్య ఒప్పందం చేసుకున్నారు.

# వేడెక్కిన కౌన్సిల్ రాజకీయం..

**• అత్యవసరంగా సమావేశమైన వైసీపీ కౌన్సిలర్లు, నేతలు • కౌన్సిల్ సమావేశంపై పట్టుబట్టనున్నట్లు వైసీపీ నేతల వెల్లడి**



**గుంటూరు మేజర్ న్యూస్:** గుంటూరు నగర పాలక సంస్థలో రాజకీయాలు హాట్ హాట్‌గా ఉన్నాయి. అధికారులు వర్సెస్ వైసిపి నాయకులు అన్న తీరులో నగర పాలక సంస్థ రాజకీయం నడుస్తోంది. గత నెలలో వాయిదా పడిన కౌన్సిల్ సమావేశంపై ఇప్పటికీ సందిగ్ధత నెలకొంది. తెలుగుదేశం పార్టీ నాయకులు నగర కమీషనర్ పులి శ్రీనివాసులకు వత్తాసు పలుగుతుండడం మరోవైపు వైసిపి నాయకులను కమిషనర్ పరిగండ్లకు తీసుకొని అభివృద్ధి కార్యక్రమాలను భాగస్వామ్యం చేయకపోవడంతో గత కొద్ది రోజులుగా గుంటూరు నగర పాలక సంస్థ రాజకీయం వేడెక్కింది. కౌన్సిల్ సమావేశం సగంలోని ఆగిపోయినప్పటికీ దాన్ని పూర్తి చేయకుండా అత్యవసరంగా స్టాండింగ్ కౌన్సిల్ ఎందుకని నిర్వహణకు తేజ ప్రకటించడంపై కంగుతున్న వైసిపి నేతలు సమావేశం గురించి వైసీపీ సభ్యులు అత్యవసరంగా సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి అంబటి రాంబాబు పాల్గొని వైసీపీ సభ్యులకు దిశానిర్దేశం చేస్తున్నారు. కౌన్సిల్ సమావేశం నిర్వహణపై సస్పెన్స్ కొనసాగుతోంది. గుంటూరులో వైసీపీ నేతలు అత్యవసర సమావేశం అయ్యారు. గుంటూరు మేయర్ కావటి మనోహర్ నాయుడు, డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు, వైసీపీ జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గుంటూరు మేయర్ కావటి మనోహర్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ గుంటూరు కమిషనర్ వ్యవహరిస్తున్న తీరు ప్రజాప్రతినిధులు, ప్రజలకు దురదృష్టకరంగా తయారైందని చెప్పారు. సభ్యుల ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సి ఉండగా తప్పించుకునే ప్రయత్నం చేశారని అన్నారు. మేయర్‌కు సమాచారం ఇవ్వకుండా కౌన్సిల్ సమావేశం నుంచి వెళ్లిపోయారని మండిపడ్డారు.ఈ సభలో కమిషనర్ దురుసుగా ప్రవర్తించారని అన్నారు. పబ్లిక్ సర్వెంట్, సీనియర్ అధికారి ఇలా ప్రవర్తించడం సరికాదని అన్నారు.

### నేడే సమావేశం కౌన్సిల్ నిర్వహించాలి...

వాయిదా పడిన కౌన్సిల్ సమావేశం నిర్వహించాలని కమిషనర్‌కి ఈనెల 7వ తేదీన లిఖిత పూర్వకంగా, వాట్సాప్, మెయిల్ ద్వారా సమాచారం ఇచ్చానని గుర్తుచేశారు. ఈ విషయంపై ఇప్పటి వరకు కమిషనర్ నుంచి ఎలాంటి స్పందన లేదని అన్నారు. చట్టప్రకారం మేయర్‌కు కూడా కౌన్సిల్ సమావేశం పెట్టే అధికారం ఉందని గుర్తుచేశారు. ఈనెల 17వ తేదీన కౌన్సిల్ సమావేశం పెట్టాల్సి ఉంటుందని అన్నారు. వాయిదా పడిన అనంతరం 3 రోజులకు కౌన్సిల్ సమావేశం తప్పనిసరిగా పెట్టాలని చెప్పారు.సంక్రాంతి సంబరాలు సందర్భంగా ప్రోటోకాల్ పాటించకుండా ప్రజాప్రతినిధులను అవమానించారని అన్నారు. రేపు (శుక్రవారం) నాటికి వైసీపీ కార్పొరేటర్లు అందరూ నగరపాలక సంస్థకు చేరుకుంటారని తెలిపారు.కమిషనర్ ఎలా వ్యవహరిస్తారనే విషయంపై శుక్రవారం గమనించి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని గుంటూరు మేయర్ కావటి మనోహర్ నాయుడు స్పష్టం చేశారు.

### వారే వాకౌట్ చేస్తారు - మాజీ మంత్రి అంబటి రాంబాబు

గుంటూరు నగర పాలక సంస్థలో రాజకీయాలు వేడెక్కాయి. కౌన్సిల్ సమావేశం నిర్వహణపై సస్పెన్స్ కొనసాగుతోంది. గుంటూరులో వైసీపీ నేతలు అత్యవసర సమావేశం అయ్యారు. గుంటూరు మేయర్ కావటి మనోహర్ నాయుడు, డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు, వైసీపీ జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గుంటూరు మేయర్ కావటి మనోహర్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ.. గుంటూరు కమిషనర్ వ్యవహరిస్తున్న తీరు ప్రజాప్రతినిధులు, ప్రజలకు దురదృష్టకరంగా తయారైందని చెప్పారు. సభ్యుల ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సి ఉండగా తప్పించుకునే ప్రయత్నం చేశారని అన్నారు. మేయర్‌కు సమాచారం ఇవ్వకుండా కౌన్సిల్ సమావేశం నుంచి వెళ్లిపోయారని మండిపడ్డారు.ఈ సభలో కమిషనర్ దురుసుగా ప్రవర్తించారని అన్నారు. పబ్లిక్ సర్వెంట్, సీనియర్ అధికారి ఇలా ప్రవర్తించడం సరికాదని అన్నారు. గుంటూరు మేయర్ మరో 14 నెలలు అధికారంలో ఉంటారని తెలిపారు. అధికార, ప్రతిపక్ష సభ్యులు మాత్రమే కౌన్సిల్ నుంచి వాకౌట్ చేస్తారని అన్నారు. అహంకారంతో కమిషనర్ వ్యవహరించారని మండిపడ్డారు. కమిషనర్ చట్టప్రకారం నడుచుకోవాలని సూచించారు. కమిషనర్ తీరును వైసీపీ తీవ్రంగా పరిగణించిందన్నారు.కమిషనర్ తీరును తప్పుపడుతూ ఏపీవ్యాప్తంగా ప్రజా పోరాటం చేస్తామని చెప్పారు. మూడేళ్లలోకమిషనర్ పులి శ్రీనివాసులు రిటైర్ కానున్నారని.. కష్టాల్లో పడతారని చెప్పారు. ఎక్కడ ఉన్నా పులి శ్రీనివాస్ దోపిడి వెలికి తీసి రోడ్డుపై నిలబెడతామని అంబటి రాంబాబు హెచ్చరించారు.

# ఇంటర్నల్ పోగ్రామ్ పోస్టర్ ఆవిష్కరణ



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా పియం ఇంటర్న్ షిప్ ప్రోగ్రాంపై రూపొందించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ తో కలసి గురువారం కలక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి ఆదేశముల మేరకు ఆంధ్రప్రదేశ్ లో ఉన్నటువంటి నిరుద్యోగ సమస్యను రూపుమాపడానికి కృషి చేస్తున్నదన్నారు. ఇందులో భాగముగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ మేళాలు నిర్వహించి ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందన్నారు. యువతలో నైపుణ్యాల్ని పెంపొందించి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పీఎం ఇంటర్న్ షిప్ ప్రోగ్రామ్/స్కీమ్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి సంజీవరావు మాట్లాడుతూ ఈ పథకం క్రింద రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఎస్ఎస్‌సి, పాలిటెక్నిక్, ఐటీఐ, బీఏ, బీఎస్సీ, బీఫార్మసీ, బీబీఏ, బీటెక్ వంటి డిగ్రీలు ఉన్న వారెవరైనా అప్లై చేసుకోవచ్చు అన్నారు. దీనికి 21-24 ఏళ్ల మధ్య వయస్సు ఉన్నవారు అర్హులు. అప్లై చేసుకునేందుకు క్రింద తెలుపబడిన లింకు నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. https://pminternship.mca.gov.in/login ఈ ప్రోగ్రామ్‌కు ఎంపికైన వారికి వన్ టైమ్ ఇన్సిడెంట్ గ్రాంట్ రూ. 6000 మరియు భారత ప్రభుత్వం ద్వారా నెల వారి సహాయం రూ. 4,500, పరిశ్రమలు ద్వారా రూ. 500 సంవత్సరం పాటు అభ్యర్థులకు ఆర్థిక సహాయం అందిస్తారు. ఇంటర్న్ షిప్‌లో చేరే వారికి వ్యక్తిగత బీమా సౌకర్యం ఉంది. ఇప్పటికే ఉన్న పీఎం జీవన్ జ్యోతి బీమా యోజన, పీఎం సురక్షా బీమా యోజన వంటి కేంద్ర ప్రభుత్వ బీమా పథకాల ద్వారా ఇన్సూరెన్స్ కల్పిస్తారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 21వ తారీకు లోపు పై తెలుపబడిన లింకు నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా తెలిపారు . మరిన్ని వివరముల కొరకు ఏపీ ఎస్ ఎస్ డి సి కమాండ్ కంట్రోల్ : ౦91- 998853335, 8712655686, 8790118349, 8790117279, స్కిల్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ జి.వి.ఎస్. సాయి కుమార్ : 8074597926 నంబర్ నందు సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ షేక్. ఖజావలి, డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీ కుమారి, ఆర్డిఓ శ్రీనివాస రావు, జెడ్పి సిఇఓ జ్యోతిబసు, పీడీ డీఆర్ డీ ఏ, విజయలక్ష్మీ, పీడీ డ్వామా శంకర్, పీడీ హౌసింగ్ ప్రసాద్, సిపిఓ శేషశ్రీ డిఈఓ రేణుక డిఎస్ ఓ కోమలి పద్మ, జిల్లా పౌర సరఫరాల సంస్థ జనరల్ మేనేజర్ లక్ష్మీ, జీయంసీ అదనపు కమిషనర్ ఓబులేశు, డీడీ మైన్స్ అండ్ జియాలజీ డి. శ్రీ వెంకట సాయి, గ్రౌండ్ వాటర్ డీడీ వందనం, జిల్లా కో ఆపరేటివ్ అధికారి వీరాచారి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రహదారి భద్రత వారోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గురువారం కలక్టరేట్‌లోని వీసీ హాల్‌లో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు - 2025కు సంబంధించి రూపొందించిన బ్రోచర్‌లు, కరపత్రాలు, బ్యానర్‌లను జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్‌తేజ తో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. రహదారి భద్రతపై వాహనదారులు, స్టేక్ హోల్డర్స్ కు అవగాహన కల్పించాలని ఉప రవాణా కమిషనర్ సీతారామి రెడ్డికి జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ షేక్. ఖజావలి, డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీ కుమారి, ఆర్డిఓ శ్రీనివాస రావు, జెడ్పి సిఇఓ జ్యోతిబసు, పీడీ డీఆర్డీఏ, విజయలక్ష్మీ, పీడీ డ్వామా శంకర్, పీడీ హౌసింగ్ ప్రసాద్, సిపిఓ శేషశ్రీ, డిఈఓ రేణుక, డిఎస్ ఓ కోమలి పద్మ, జిల్లా పౌర సరఫరాల సంస్థ జనరల్ మేనేజర్ లక్ష్మీ, జీయంసీ అదనపు కమిషనర్ ఓబులేశు, డీడీ మైన్స్ అండ్ జియాలజీ డి. శ్రీ వెంకట సాయి , గ్రౌండ్ వాటర్ డీడీ వందనం, జిల్లా కో ఆపరేటివ్ అధికారి వీరాచారి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.


18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777



## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో
సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది,
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో
"నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని
నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో
ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను.
ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి
ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం,
5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను,
8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్,
11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి,
13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466
ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.



## నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

సంక్రాంతి శుభాకాంక్షలు..

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు
జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు
సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు,
ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి
ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు.
సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును.
మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

| | |
|---|---|
| పి. బాలు (చిన కొండయ్య)<br>బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.<br>సెల్ : 9705554777 | జి.శ్రీనివాసరావు<br>గుంటూరు జిల్లా ఇన్‌చార్జి<br>సెల్ : 9959426987 |
| ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.)<br>స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా.<br>సెల్ : 8897455466 | జి.హిరన్మాయి(కన్నల్)<br>నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి<br>జిల్లా క్రైమ్ రిపోర్టర్ |

| | | | |
|---|---|---|---|
| శేషగిరి రాజు<br>మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 8341408201 | వై.ఏసుబాబు<br>గురజాల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 9701250872 | బి.పూర్ణచంద్రరావు<br>సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9866246951 | చెవుల రంగారావు<br>మెడికల్ రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 9490544635 |
| యం.కృష్ణ<br>మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9393309149 | వి.రవికుమార్<br>తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 99083 38200 | డి. చైతన్య<br>వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9381968453 | వి.లూథర్<br>నరసరావుపేట రిపోర్టర్<br>సెల్ : 7799382078 |
| జి.ఏలియా<br>ముప్పాళ్ళ రిపోర్టర్<br>సెల్ : 9392231959 | బి.సాంబశివరావు<br>రాజుపాలెం రిపోర్టర్<br>సెల్ : 9949382676 | రమేష్<br>దుగ్గిరాల రిపోర్టర్<br>సెల్ : 9866782780 | ఎస్.వెంకటేశ్వర్లు<br>పెదకాకాని రిపోర్టర్<br>సెల్ : 9948175840 |
| కె.నాగరాజు<br>రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 7799881000 | డి.రమేష్<br>ఈపూరు రిపోర్టర్<br>సెల్ : 9110734898 | పి.లక్ష్మీనారాయణ<br>నూజెండ్ల రిపోర్టర్<br>సెల్ : 9666474953 | ఎస్.కె. రవూఫ్<br>శావల్యాపురం రిపోర్టర్<br>సెల్ : 7989434737 |
| అక్కిరెడ్డి<br>నరసరావుపేట మెడికల్ రిపోర్టర్<br>సెల్ : 9849134987 | బి.గురవయ్య<br>వినుకొండ క్రైం రిపోర్టర్<br>సెల్ : 9908340426 | వి.లక్ష్మీనారాయణ<br>రెంటచింతల రిపోర్టర్<br>సెల్ : 8500079075 | పి.వెంకటేశ్వర్లు<br>దుర్గి రిపోర్టర్<br>సెల్ : 8185815858 |
| టి.శ్రీకాంత్<br>వెల్దుర్తి రిపోర్టర్<br>సెల్ : 9912818723 | పి.మణికంఠ<br>మాచర్లటౌన్ రిపోర్టర్<br>సెల్ : 7013169885 | ఎస్.డి.మహబూబ్<br>మాచర్ల క్రైం రిపోర్టర్<br>సెల్ : 9989124898 | ఎం.కోటేశ్వరరావు<br>మాచవరం రిపోర్టర్<br>సెల్ : 6303775169 |
| డి.మల్లికార్జునరావు<br>యడ్లపాడు రిపోర్టర్<br>సెల్ : 8309237441 | రమేష్<br>క్రోసూరు రిపోర్టర్<br>సెల్ : 9493148828 | రాజ్‌కుమార్<br>పిడుగురాళ్ళటౌన్ రిపోర్టర్<br>సెల్ : 9160218268 | షేక్ నాగూర్<br>నకరికల్లు రిపోర్టర్<br>సెల్ : 98489 26300 |
| పి.ఆనంద్<br>వినుకొండ రూరల్ రిపోర్టర్<br>సెల్ : 8125125239 | నాగరాజు<br>మంగళగిరి టౌన్ రిపోర్టర్<br>సెల్ : 9032258913 | రమేష్<br>నరసరావుపేట రూరల్ రిపోర్టర్<br>సెల్ : 7075942600 | "నేటి దినపత్రిక సూర్య"<br>ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం.<br>9/1, అరండల్‌పేట, గుంటూరు. |